

## నాడు రైతులను పట్టించుకోని బీఆర్ఎస్

- నేడు రైతు దీక్షలతో మరోసారి రైతులను మధ్య పెడుతున్నారు
- ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ

2

www.netifocusnews.com

నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక

తెలంగాణ జిల్లాలు

బుధవారం 19, ఫిబ్రవరి 2025 పేజీలు: 04

## వేసవిలో నీటి ఎద్దడి సమస్య తలెత్తకుండా

# కార్యాచరణ రూపొందించాలి

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి

మహబూబాద్, (ఫోకస్ న్యూస్ ప్రతినిధి/సైదులు)-18:

**రానున్న వేసవిలో నీటి ఎద్దడి సమస్య తలెత్తకుండా** కార్యచరణ రూపొందించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అన్నారు. మంగళవారం హైదరాబాద్ నుండి ఇతర ముఖ్య కార్యదర్శి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, జిల్లా అధికారులతో సాగునీరు, త్రాగునీరు, నిర్మాణ రంగానికి విద్యుత్ అంతరాయం కలగకుండా విద్యుత్ సరఫరా, రైతు భరోసా, రబీ సీజన్‌కు సాగునీటి సరఫరా, యూరియా కొరత, రేషన్ కార్డుల జారీ, రెసిడెన్షియల్ పాఠశాలల సందర్శన అంశాల పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ వచ్చే వేసవికాలం దృష్ట్యా ప్రజలకు త్రాగునీటి ఇబ్బందులు లేకుండా కార్యచరణ రూపొందించి నిరంతరం నీటిని అందించే విధంగా ప్రణాళిక బద్ధంగా అమలు చేయాలని తెలిపారు. రబీ సీజన్ కొరకు సాగునీటి సమస్య మిగతా 2లో..





## గిరిజనుల విద్యాభివృద్ధే లక్ష్యం

- అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ

2 లో



## గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణా కేంద్రానికి రూ.2 కోట్లు మంజూరు

- ఎమ్మెల్యే మేఘారెడ్డి

వనపర్తి ప్రతినిధి, (నేటి ఫోకస్‌న్యూస్):

వనపర్తి జిల్లా కేంద్రంలో గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ కేంద్రం ఏర్పాటుకు ప్రభుత్వం 2 కోట్లు మంజూరు చేసిందని ఎమ్మెల్యే మేఘా రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సహకారంతో చేపట్టే స్వయం ఉపాధి శిక్షణలో గ్రామీణ ప్రాంతాల్లోని యువతను జాగృతం చేసి ఆర్థిక స్వావలంబన పొందేందుకు ప్రత్యేక కృషి చేయనున్నట్లు ఆయన తెలిపారు. నిరుద్యోగ యువతకు అందించే శిక్షణతో వివిధ సంస్థలలో ఉపాధి అవకాశాలు లభించే అవకాశం ఏర్పడుతుందని ఆయన చెప్పారు. ఉపాధి శిక్షణ కేంద్రానికి సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇన్చార్జి మంత్రి దామోదర రాజనర్సింహ, జిల్లా మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎంపీ మల్లు రవి లకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



## వేసవిలో నీటి ఎద్దడి సమస్య తలెత్తకుండా

# కార్యచరణ రూపొందించాలి

(మొదటిపేజీ తరువాయి..)

లేకుండా ప్రాజెక్టులు, చెరువులపై సమీక్షించి ముందస్తు చర్యలు చేపట్టాలని తెలిపారు. వ్యవసాయ సాగులో రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని, ఈ నేపథ్యంలో యూరియా కొరత లేకుండా చూడాలని తెలిపారు. వేసవికాలంలో వ్యవసాయానికి, త్రాగునీటికి, నిర్మాణ రంగానికి విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా చర్యలు చేపట్టాలని తెలిపారు. అర్హత గల ప్రతి రైతుకు రైతు భరోసా అందించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రజాపాలనలో రేషన్ కార్డుల కొరకు వచ్చిన దరఖాస్తులలో అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు జారీ చేసేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. గురుకుల పాఠశాలలను జిల్లా అధికారులు సందర్శించి పాఠశాలలో నెలకొన్న సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు.

మొదటి అంతస్తులోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె. వీర బ్రహ్మాచారి, జిల్లా అధికారులతో కలిసి



జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ హాజరయ్యారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం అధికారులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వ్యవసాయ రంగానికి, త్రాగునీటికి, నిర్మాణ రంగానికి విద్యుత్ అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని , విద్యుత్ వినియోగంపై అధికారులతో సమీక్షిస్తూ అవసరమైన చర్యలు, రైతు భరోసా పథకం క్రింద అర్హులైన అందరికీ పథకం అందించే విధంగా ప్రభుత్వ ఆదేశాల ప్రకారం చర్యలు చేపడుతున్నామని, రేషన్ కార్డుల కొరకు ప్రజా పాలనలో వచ్చిన దరఖాస్తులను సంబంధిత అధికారుల సమన్వయంతో క్షేత్రస్థాయిలో పరిశీలన ప్రక్రియ పూర్తి చేసి శాసనమండలి సభ్యుల ఎన్నికల ప్రవర్తన నియమావళి ముగిసిన వెంటనే అర్హులైన వారందరికీ అందించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. వేసవిలో ప్రజలకు త్రాగునీటి సమస్య లేకుండా జిల్లాలోని మారుమూల ప్రాంతాల వరకు నీటిని అందించేందుకు అధికారుల సమన్వయంతో కార్యచరణ ప్రణాళిక ప్రకారం అన్ని చర్యలు చేపట్టాలని, సంబంధిత అధికారులకు సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్లో జెడ్పి సీఈవో పురుషోత్తం, ఎలక్ట్రిసిటీ ఎస్సిఈ నరేష్ కుమార్, డిఎస్ఓ ప్రేమ్ కుమార్, డీఈవో విజయనిర్మల, డిపిఓ హరిప్రసాద్, నీటి పారుదల, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# సమీకృత మార్కెట్ పనులు త్వరగా పూర్తిచేయాలి

- ఎమ్మెల్యే మేఘారెడ్డి

వనపర్తి ప్రతినిధి, (నేటి ఫోకస్ న్యూస్):

ఖిల్లా గణపురం మండల కేంద్రంలో నిర్మిస్తున్న సమీకృత మార్కెట్ సముదాయ భవన నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఎమ్మెల్యే మేఘారెడ్డి సూచించారు. మంగళవారం నిర్మాణ పనులను స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వనపర్తి, మహబూబ్నగర్ జిల్లా కేంద్రాలకు మధ్యలో ఖిల్లా గణపురం మండల కేంద్రం ఉండడం వల్ల వ్యాపార రంగానికి అనువైనదిగా ఉందని అన్నారు. బిజినపల్లి, భూత్పూర్, మూసాపేట, పెద్దమందడి మండలాల పరిధిలోని శివారు గ్రామాల ప్రజలు ప్రతి పనికి గణపురం వెళుతుంటారని ఆయన తెలిపారు. వ్యాపార సముదాయ భవన నిర్మాణం త్వరగా పూర్తిచేస్తే చిరు వ్యాపారులకు చాలా అణువుగా ఉంటుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ క్యామా వెంకటయ్య మాజీ జెడ్పిటిసి రవీందర్ రెడ్డి వెంకట్రావు సాయి చరణ్ రెడ్డి నవీన్ రెడ్డి ప్రకాష్ రాజు రమేష్ జయకర్ లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ లోక్ అదాలత్‌ను

# సద్వినియోగం చేసుకోండి

- జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి ఎంఆర్ సునీత

వనపర్తి ప్రతినిధి, (నేటి ఫోకస్ న్యూస్):

ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న కేసుల పరిష్కారానికి జాతీయ లోక్ అదాలత్ గొప్ప అవకాశమని, జిల్లా ప్రజలు దీన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి ఎంఆర్. సునీత తెలిపారు. మంగళవారం జిల్లా కోర్టు మీటింగ్ హాల్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో జిల్లా న్యాయ సేవా ధికార సంస్థ కార్యదర్శి వి.రజినీతో కలిసి మాట్లాడారు. మార్చి 8న జిల్లా కోర్టు ప్రాంగణంలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నామని పెండింగ్‌లో ఉన్న సివిల్, క్రిమినల్ కేసులను పరిష్కరించుకోవాలని సూచించారు. లోక్ అదాలత్ ద్వారా కోర్టులకు వెచ్చించే సమయాన్ని ఆదా చేసుకోవడమే కాకుండా కోర్టు ఫీజు కూడా వాపస్ తీసుకోవచ్చని చెప్పారు. లోక్ అదాలత్ ద్వారా రాష్ట్రంలోనే వనపర్తి జిల్లా స్థానం మెరుగుపడుతోందని అన్నారు. గత డిసెంబర్ 14న నిర్వహించిన లోక్ అదాలత్ లో అత్యధిక కేసులు పరిష్కారం చేసి రాష్ట్రంలో 22వ స్థానంలో నిలిచిందని గుర్తు చేశారు.



## నాడు రైతులను

# పట్టించుకోని బిఆర్ఎస్

అచ్చంపేట, (నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి/ఆర్.భరత్)-ఫిబ్రవరి 18:

ఆమనగల్ రైతు సభలో కేటీఆర్ ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ పచ్చ అబద్ధాలు మాట్లాడుతున్నాడని హైదరాబాదు సీఎల్పీ కార్యాలయంలో పరిటాల శాఖ మంత్రి జూపల్లి కృష్ణా రావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అచ్చంపేట ఎమ్మెల్యే డా.చిక్కుడు వంశీకృష్ణ ప్రజా పాలనలో రైతు సంక్షేమ ధ్యేయంగా పని చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. మరియు తెలంగాణ ప్రజలు కోరికను మేరకు కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఏర్పాటు చేస్తే అదేవిధంగా నీళ్లు నిధులు నియామకాలతో ఏర్పడిన తెలంగాణను గత ప్రభుత్వం గత పది సంవత్సరాలలో అన్ని వర్గాలను ప్రజలను మోసం చేశాడన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రైతు ప్రజా పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను చూసి ఓర్వలేక రైతు సభల తో మరోసారి జనంలోకి వస్తున్నారు.ఎన్ని ప్రయత్నాలు చేసినా తెలంగాణ ప్రజలు బిఆర్ఎస్ పార్టీని నమ్మే పరిస్థితి లేదు అన్నారు.

# గిరిజనల విద్యా అభివృద్ధే లక్ష్యం

అచ్చంపేట, (నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి/ఆర్.భరత్)-ఫిబ్రవరి 18:

నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట కు కేటాయించిన గిరిజన డిగ్రీ గురుకుల కళాశాల ను జడ్చర్ల నుంచి అచ్చంపేట కు తీసుకురావాలని అచ్చంపేట శాసన సభ్యులు డా చిక్కుడు వంశీకృష్ణ ని వారి నివాసంలో కలిసి వినతి పత్రం అందించిన అచ్చంపేట గిరిజన సేవా సంఘం నాయకులు ఆ సంఘం నాయకులు డా వంశీకృష్ణ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా గిరిజన ఆదివాసీ విద్యార్థుల విద్య కోసం 2017 సంవత్సరంలో 22 గిరిజన డిగ్రీ కళాశాలలను ఏర్పాటు చేయటం జరిగింది.తత్ఫలితంగా మన నాగర్ కర్నూల్ జిల్లా కు ప్రభుత్వం ఒక గిరిజన పురుషుల డిగ్రీ కళాశాల ను కేటాయించటం జరిగింది. నాగర్ కర్నూలు జిల్లా లో గిరిజన డిగ్రీ కళాశాలను ప్రారంభించడానికి ప్రధాన కారణం ఇక్కడ ఎక్కువ సంఖ్యలో గిరిజన సామాజిక వర్గానికి చెందిన లంబాడీ, చెంచు, ఎరుకల విద్యార్థులు ఉండటమే. ఇందులో బాగంగా కళాశాలని అచ్చంపేట లో 2017 ఆగస్టులో ప్రారంభించటం జరిగింది. ఈ పరిసర ప్రాంతాల్లో గిరిజన ఆదివాసీ విద్యార్థులు ఎక్కువ సంఖ్యలో ఉండటం వలన గిరిజన విద్యార్థులు ఉన్నత విద్యా అభివృద్ధి చెందోదనే ఉద్దేశం తో అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు కళాశాల ను 2019 సంవత్సరంలో జడ్చర్ల కు తరలించడానికి ముఖ్య పాత్ర పోషించారు అని అన్నారు. అచ్చంపేట శాసన సభ్యులు డా వంశీకృష్ణ గారు మాట్లాడుతూ అచ్చంపేట నియోజన వర్గం లో ఉన్నటువంటి గిరిజనలకు విద్యా అభివృద్ధి చేయడమే లక్ష్యం గా పనిచేస్తా అదే విధంగా గిరిజన డిగ్రీ పురుషుల కళాశాల తో పాటుగా గా మన్ననూర్ నుంచి మొయినాబాద్ లో తరలించిన సిఓఇ కళాశాల ను అచ్చంపేట నియోజన వర్గానికి తీసుకోవడానికి ప్రయత్నం చేస్తున్నట్లు చేపారు ఈ కార్యక్రమం లో గిరిజన సేవా సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ ఛత్రునాయక్, గిరిజన సేవా సంఘం ప్రచార కార్యదర్శి భరత్, గిరిజన యువజన సేవా సంఘం అధ్యక్షులు నరసింహనాయక్ శ్రీనివాస్ నాయక్, వినోద్ నాయక్,జాను, శక్రు, బలరాం,దశరథం, రమేష్,శివ, రాహూల్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కళాశాలలో చేరి..

# తల్లిదండ్రులకు ఆర్థిక భారం తగ్గించండి

- పొలిటికల్ సైన్స్ అధ్యాపకుడు కృష్ణయ్య

వనపర్తి ప్రతినిధి, (నేటి ఫోకస్ న్యూస్):

ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసించే విద్యార్థులు ప్రభుత్వ కళాశాలాల్లో చేరి తల్లిదండ్రులకు ఆర్థిక భారాన్ని తగ్గించాలని పెబ్బేరు ప్రభుత్వ జూనియర్ కళాశాల పొలిటికల్ సైన్స్ అధ్యాపకులు సి.కృష్ణయ్య విద్యార్థులకు ఉద్బోధించారు. ఇంటర్మీడియట్ కమిషనర్, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి ఆదేశాల మేరకు మంగళవారం పెబ్బేరులోని కస్తూరిబా పాఠశాల విద్యార్థినులకు మోటివేషనల్ క్లాసులు ఇచ్చినట్లు ఆయన తెలిపారు. పదవ తరగతి పూర్తి చేసుకునే విద్యార్థులు ప్రైవేటు కళాశాలల మోజులో పడి తల్లిదండ్రులకు ఆర్థిక భారం చేయొద్దని, తమ కళాశాలలో ఎంపీసీ, బైపిసి, సీఈసీ, హెచ్ఇసి గ్రూపులతోపాటు అధునాతన సైన్స్ లాబొరేటరీ సదుపాయం ఉందని తెలిపారు. అలాగే కళాశాలలో మంచి సుశిక్షితులైన అధ్యాపకులు ఉన్నారని గుర్తు చేశారు. ప్రైవేటు కళాశాలలకు దీటుగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంచి అనుభవం కలిగిన అధ్యాపకులు ఉండడం వల్ల కళాశాలకు మంచి మంచి ర్యాంకులు వచ్చి ఎంతోమంది విద్యార్థులు ఉన్నత చదువులు చదివి భవిష్యత్తుకు బాటలు వేశారని తెలిపారు. కార్యక్రమంలో కస్తూరిబావిద్యాలయం ఎస్ఓ పద్మ, టీచర్ అనురాధ, ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు కృష్ణకుమారి, నవీన్ కుమార్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల నృత్య ప్రదర్శన అదుర్స్

తొర్రూరు ఫోకస్ న్యూస్ 18.02.2025

సాంప్రదాయ నృత్య ప్రదర్శనల్లో తొర్రూరు కు చెందిన మువ్వా డ్యాన్స్ మ్యూజిక్ అకాడమీ చిన్నారులు ఉత్తమ ప్రదర్శన కనబరిచారు. రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ, పాండవ కృష్ణ నృత్యాలయ సంస్థ ఆధ్వర్యంలో హైదరాబాదులోని రవీంద్రభారతి లో తాండవ కృష్ణ 15 వసంతాల నాట్య ఉత్సవం పేరిట సాంస్కృతిక నృత్య ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమాల్లో తొర్రూరు మువ్వ డ్యాన్స్ అకాడమీ కి చెందిన విద్యార్థులు అద్భుత నృత్య ప్రదర్శన తో ఆకట్టుకున్నారు. కళాభిమానుల నడుమ ప్రదర్శించిన కూచిపూడి, సాంప్రదాయ నృత్య ప్రదర్శన ఆద్యంతం ఆహుతులను ఆకట్టుకుంది. విద్యార్థుల నృత్య ప్రదర్శనను తిలకించిన నిర్వాహకులు విద్యార్థుల ప్రత్యేకంగా అభినందించారు. మహబూబాబాద్ ఎమ్మెల్యే భుక్యా మురళి నాయక్ , రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ డైరెక్టర్ మామిడి హరికృష్ణ లు విద్యార్థులను




సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.నేటితరం విద్యార్థులు సాంప్రదాయ నృత్య ప్రదర్శనలు నేర్చుకోవడం అవసరమని, భారతీయ సంస్కృతిలో సాంప్రదాయ నృత్య ప్రదర్శనలకు ప్రత్యేక స్థానం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహబూబాద్ మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ భూక్య ఉమా మురళి నాయక్, దర్శకులు గట్టు నవీన్, మల్లిక్, నిర్మాత గణపతి రెడ్డి, కళాకారులు సాదుల మనోజ్, వెంకీ, జీవన్, కాదు ల వరుణ్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా ఎల్లమ్మ తల్లి పండుగ వేడుకలు

రాయపర్తి ఫోకస్ న్యూస్ ప్రతినిధి సైదులు 18.02.2025



రాయపర్తి మండలంలోని కొండూరు గ్రామంలో ఎల్లమ్మ తల్లి పండుగ వేడుకలో ముఖ్యఅతిథిగా పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి పాల్గొని మండలంలోని కొండూరు గ్రామంలోని గుట్టమీద భక్తిశ్రద్ధలతో ఎల్లమ్మ తల్లి పండుగలో భక్తులతో కలిసి గంప నెత్తినెత్తుకొని అమ్మవారిని ప్రత్యేకంగా దర్శించుకుని పూజలు చేశారు. భక్తి మయమైన ఈ వేడుకల్లో వారు ఉత్సాహంగా పాల్గొని అమ్మవారికి ప్రత్యేక అభిషేకం అర్చనలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూఎల్లమ్మ తల్లి అనుగ్రహం అందరికీ కలగాలని ఇలాంటి ఆధ్యాత్మిక వేడుకలు ప్రజల మనోభావాలను మరింత బలపరిచేలా ఉండాలి. మన సంస్కృతి సంప్రదాయాలను పటిష్టంగా కొనసాగించాల్సిన బాధ్యత మనందరిదీ. అమ్మవారి కృపతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షిస్తున్నాను అని తెలిపారు.

అంతేకాకుండా గ్రామ ప్రజలు భక్తులు యాత్రికులు పెద్ద సంఖ్యలో ఈ పండుగలో పాల్గొన్నారు. స్థానిక మహిళలు భక్తులు గంపలతో అమ్మవారికి తమ భక్తి అర్పించారు. ఆలయ పరిసరాల్లో వివిధ భక్తి కార్యక్రమాలు సంగీత భజనలు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ఆలయ కమిటీ సభ్యులు రాజకీయ నాయకులు మహిళా సంఘాలు స్థానిక ప్రజాప్రతినిధులు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# శ్రీ బంగారు మైసమ్మ కృపతో ప్రజలు చల్లంగా ఉండాలి

**16వ వార్షికోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే తనయుడు చింత సాయినాథ్**

ఫోకస్ న్యూస్ (సదాశివపేట) ఫిబ్రవరి 18.

శ్రీ బంగారు మైసమ్మ తల్లి కృపతో ప్రజలందరూ చల్లంగా ఉండాలని ఎమ్మెల్యే తనయుడు చింత సాయినాథ్ అన్నారు. మంగళవారం నాడు శ్రీ బంగారు మైసమ్మ 16 వార్షికోత్సవం సందర్భంగా ఆలయ కమిటీ అధ్యక్షుడు అడ్డగట్ల మనోహర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధార్మిక కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథులుగా హాజరై ఆలయంలో అమ్మవారిని దర్శించుకున్నారు అనంతరం సామూహిక కళాశాల ఊరేగింపులు ప్రారంభించారు అంతకుముందు ఆలయంలో అమ్మవారికి అభిషేకం. కుంకుమార్చన హెూమం. నిర్వహించారు పాల్గొన్న భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ సందర్భంగా సాయినాథ్ మాట్లాడుతూ కొలిచిన వారికి కొండంత దేవత బంగారు మైసమ్మ తల్లి అని ఆమె కృపతో ప్రజలందరూ చల్లంగా ఉండాలని వేడుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కామరతపు మురళి. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాచర్ల చంద్రయ్య. ఆల్ ఇండియా డాక్టర్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ సోమచంద్రశేఖర్. జిల్లా అధ్యక్షులు కొప్పెర హరిహర కిషన్. మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ శ్రీధర్ రెడ్డి. పద్మశాలి సంఘం అధ్యక్షుడు మేకల జనార్ధన్. మాజీ అధ్యక్షుడు అంబటి విశ్వనాథ. ప్రధాన కార్యదర్శి ఎన్నం మల్లేశం.కోట రుక్మయ్య. అడ్డగట్ల వెంకటేశం. కోటరవీందర్. ఆటి పాముల కృష్ణ, శంకర్. వీరేశం. నర్సింలు. ఆలయ పూజారి నాగేష్ పంతులు ఆలయ కమిటీ భక్త బృందం పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

# ఉద్యాన కళాశాల పూర్వ విద్యార్థులకు ఘన సత్కారం



పెద్దమందడి నేటి ఫోకస్ న్యూస్:

మోజర్ల ఉద్యాన కళాశాలలో విద్యనభ్యసించి ఉద్యాన శాఖ అధికారులుగా ఎంపికైన పూర్వ విద్యార్థులకు కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ పిడిగం సైదయ్య మంగళవారం ఘన సత్కారం చేశారు. కళాశాలలో ఉద్యాన కోర్సు అభ్యసించి తెలంగాణ వ్యాప్తంగా పదిమంది పూర్వ విద్యార్థులు ఉద్యాన శాఖ అధికారులుగా ఎంపిక కాగా ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలో బాధ్యతలు చేపట్టిన మహేష్ వినాయక రుద్ర శివతేజ వెంకటరమణ లను వారు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కళాశాలకు చేరుకున్న పూర్వ



విద్యార్థులకు కళాశాల అధ్యాపక బృందం తో పాటు విద్యార్థులు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ షహనాజ్, డాక్టర్ పూర్ణిమ మిశ్రా, డాక్టర్ శంకర స్వామి, డాక్టర్ శ్రీనివాస్, నవ్య, శ్వేత పాల్గొన్నారు.

# బీసీలకు 52% రిజర్వేషన్లు కల్పించాల్సిందే.!

**-అఖిలపక్ష ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు సతీష్ యాదవ్**

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:

బీసీలకు 52% రిజర్వేషన్లు కల్పించాల్సిందేనని అఖిలపక్ష ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు సతీష్ యాదవ్ అన్నారు. మంగళవారం ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో బీసీ సమాజ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. బీసీల ఓట్లతో



రాజ్యాధికారం చేపడుతున్న పాలకులు ఎంత కాలం బీసీలను మభ్యపెడుతూ పనికిరాని పదవులు కట్టబెట్టి మాయలో పడేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాజ్యాధికారం దిశగా బీసీలు అడుగులు వేయాలని అందుకు ఇదే సరైన సమయం అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కుల గణన పేరిట సర్వే చేయించి బీసీల శాతాన్ని తక్కువగా చూపడం సరికాదన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీల సత్తా చాటి రాజ్యాధికారం దిశగా ముందుకు సాగాలని సూచించారు. కార్యక్రమంలో బీసీ సమాజ్ నేత సూర్యారావు ఉమ్మడి జిల్లా బీసీ నాయకులు శ్రీనివాస సాగర్, నాయకులు శంకర్ రాజ్కుమార్ సతీష్ బాలు పాషా శివకుమార్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# విశ్రాంతి లేకుండా పని చేస్తోన్న ఎర్రబెల్లి ట్రస్ట్

**- బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య-**

పెద్ద వంగర ఫోకస్ న్యూస్ ప్రతినిధి సైదులు



పాలకుర్తి నియోజకవర్గం ప్రజలకు గత ఎన్నో ఏళ్లుగా అవిశ్రాంతంగా ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ సేవలు అందిస్తుందని టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఈదురై అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని టీఆర్ఎస్ కార్యాలయంలో ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్పర్సన్ ఉషా దయాకర్ రావు జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఈదురు ఐలయ్య మాట్లాడారు. విద్య, వైద్య, ఆరోగ్య, ఉపాధి, ఉద్యోగ, జీవనోపాధి రంగాలలో ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ సేవలు వెలకట్టలేనివన్నారు. ప్రకృతి విపత్తుల సమయంలో ఆపన్నులకు అండగా నిలిచింది పేర్కొన్నారు. ఆర్థిక, ఆహార, తాగునీరు, రక్తదానం, వైద్యసాయం, నిత్యావసరాల పంపిణీ వంటి కార్యక్రమాల ద్వారా సేవా కార్యక్రమాలు మారుమూల గ్రామాలకు సైతం విస్తరించాయని తెలిపారు. ఎర్రబెల్లి చారిటబుల్ సేవలు అందుకుని ఎంతోమంది ఉపాధి పొందారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి యాదగిరి రావు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీరాం సంజయ్, మండల పార్టీ ఉపాధ్యక్షులు కునుకుంట్ల వెంకన్న, మాజీ మండల కో ఆప్షన్ సభ్యులు యండి. ముజుబుద్దీన్, మాజీ సర్పంచ్ లు విశ్వనాధుల జ్ఞానేశ్వరా చారి, వేముల రఘు,చింతల భాస్కర్, జాటోత్ రెడ్యా,మాజీ ఎంపీటీసీ ఎర్ర వెంకన్న, పిఎసిఎస్ డైరెక్టర్ అనపురం రవి,గ్రామ పార్టీ అధ్యక్షులు భూక్యా శ్రీను, గ్రామ పార్టీ కార్యదర్శులు రాంపాక నారాయణ, జాటోత్ సీతారాం, యూత్ నాయకులు జాటోత్ శంకర్,దారావత్ నవీన్,గ్రామ పార్టీ ఉపాధ్యక్షులు మందపూరి సతీష్, ధర్మారపు యాకయ్య, రాయారపు స్వామి, ముద్దసాని హరి, శ్రీరాం యాకయ్య, బొమ్మెరబోయిన కొమురయ్య, బెల్లంకొండ సోమనర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.




# పోగొట్టు కున్న ఫోన్‌ను తిరిగి అప్పగించిన అచ్చంపేట పోలిసులు

అచ్చంపేట నియోజకవర్గం నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఆర్ భరత్ ఫిబ్రవరి 18

నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజ క వర్గ పోలీస్ స్టేషన్ పరిధిలో సి ఈ ఐ ఆర్ పోర్టల్ ద్వారా ఫోన్ పోగొట్టుకున్న వ్యక్తికి ఫోన్ గుర్తించి తిరిగి అప్పగించిన అచ్చంపేట పోలీస్ లు మున్సిపాలిటీలో విధులు నిర్వహిస్తున్న తుమ్మ శివ గ్రామం తెలకపల్లి అను వ్యక్తి డ్యూటీలో ఉండగా 14ఫిబ్రవరి 25 రోజు తన చరవానిని ఎక్కడో జారవిడుచు కున్న విషయాన్ని పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేయగా అచ్చంపేట పోలీసు వారు అట్టి ఫిర్యాదును సిఈ ఐ ఆర్ పోర్టల్ నందు రిజిస్టర్ చేసి మొబైల్ ను ట్రేస్ అవుట్ చేసి బాధితుడికి తిరిగి అప్పగించారు. అదేవిధంగా అచ్చంపేట పట్టణంలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తున్న ఎనిమిది మంది వ్యక్తులపై కేసులు నమోదు చేసినట్లు అచ్చంపేట ఎస్సై రమేష్ పత్రికా ముఖంగా తెలియజేశారు.



# సాయం చేయడం బాధ్యతగా భావించాలి

**- వేముల వెంకన్న**

పెద్దవంగర ఫోకస్ న్యూస్ ప్రతినిధి సైదులు 18.02.2025

సమాజానికి చేతనైన సాయం చేయడమే తన సంకల్పమని దాతలు వేముల బిక్షపతి, వెంకన్న, ప్రభాకర్ లు అన్నారు. మంగళవారం మండలంలోని ఉప్పరగూడెం ప్రాథమికోన్నత పాఠశాలకు వారి తండ్రి కీర్తిశేషులు రామస్వామి జ్ఞాపకార్థం రూ. 20వేల విలువచేసే 60 లీటర్ల సామర్థ్యం కలిగిన ఆర్వో వాటర్ ప్యూరిఫైడ్ తో పాటు విద్యార్థులకు విద్యాసామాగ్రిని అందజేశారు. తన సంపదనలో కొంత భాగం సామాజిక సేవకు వెచ్చిస్తానని వారు తెలిపారు. కార్యక్రమంలో హెచ్ ఎం విజయ వర్ధన్ రెడ్డి కాంగ్రెస్ సీనియర్ నాయకులు దుంపల కుమారస్వామి, ఉప్పలయ్య, వేముల రఘు, సందీప్ కుటుంబ సభ్యులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్టానికి వన్నె తెచ్చిన మహబూబాబాద్ పోలీస్



ఫోకస్ న్యూస్ ప్రతినిధి సైదులు, 18.02.2025

అల్ ఇండియా లో సిల్వర్ మెడల్ పొందిన అంజయ్య ను అభినందించిన మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాద్ కేకన్ రెండు నెలల పాటు ఇంటిగ్రేటర్ ఇంటెలిజెన్స్ ట్రైనింగ్ అకాడమీ లో %్రూ% రామకృష్ణ ఇంటలిజెన్స్ సెక్యూటీ వింగ్ ఆధ్వర్యంలో ట్రైనింగ్ తీసుకుని ఇంటిగ్రేటర్ ఇంటెలిజెన్స్ ట్రైనింగ్ అకాడమీ లో %్రూ% రామకృష్ణ ఇంటలిజెన్స్ సెక్యూటీ వింగ్ ఆధ్వర్యంలో ట్రైనింగ్ తీసుకుని ఈనెల ఫిబ్రవరి 10నుండి15 తారీఖున ఝూర?ండ్ రాష్ట్రం రాంచీ లో జరిగిన 68 వ ఆల్ ఇండియా పోలీస్ డ్యూటీ మీట్ లో ఆంటీ సబటేజ్ చెక్ రూమ్ సర్చ్ విభాగం వి వి ఐ పి. విఐపి నివాసం ఉండే రూంను ఎలాంటి హానికర వస్తువులు లేకుండా చుకునే విధానంలో తెలంగాణా తరుపున పాల్గొన్న అంజయ్యకు సిల్వర్ మెడల్ ఝూర?ండ్ ఐజి ఎస్.కే సిహ్నా చేస్తులమీదుగా అందుకున్నారు ఇందుకు మహబూబాబాద్ జిల్లా తరుపున జిల్లా సూపర్ఇండెంట్ ఆఫ్ పోలీస్ సుధీర్ రాంనాద్ కేకన్ రిజర్వు డి.ఎస్.పి శ్రీనివాస్ విజయ్ ప్రతాప్,అడ్మిన్ రిజర్వు ఇన్ స్పెక్టర్ అనిల్ కుమార్ బాంబు స్క్వాడ్ సిబ్బంది ఆంజయ్యకు అభినదలు తెలియజేశారు

# మహిళలు స్వశక్తితో ఎదగాలి -నాబార్డ్ సీజీఎం ఉదయ్ భాస్కర్

పెద్దవంగర ఫోకస్ న్యూస్ ప్రతినిధి సైదులు 18.02.2025







మహిళలు స్వశక్తితో ఆర్థికంగా ఎదగాలని నాబార్డ్ చీఫ్ జనరల్ మేనేజర్ ఉదయ్ భాస్కర్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో సొసైటీ ఫర్ లక్ష్యం సోషల్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో నిర్వహింస్తున్న మిల్లెట్స్ తయారీ వర్క్ షాప్ లో బేకరీ ఒవేన్ ను ప్రారంభించి మాట్లాడారు. మహిళలు స్వయం ఉపాధి పొందేందుకు శిక్షణా శిబిరాలను సద్వినియోగం చేసుకుంటూ శిక్షణ పొందిన ప్రతిఒక్కరూ తమ గ్రామాలతోపాటు పట్టణాల్లో సైతం యూనిట్లను ఏర్పాటు చేసుకోవాలని ఏర్పాటు సూచించారు. శిక్షణ పొందిన మహిళలు యూనిట్‌ను ఏర్పాటు చేసుకునేందుకు బ్యాంకుల ద్వారా రుణ సదుపాయాన్ని కల్పించేందుకు సహకరిస్తామన్నారు. ప్రాడక్ట్ సేల్స్ చేసుకునేందుకు మార్కెట్లో మెళుకువలు తెలుసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏజీఏం చంద్రశేఖర్, అసిస్టెంట్ మేనేజర్ నిత్యం,లక్ష్యం ఫౌండేషన్ సిఈఓ లత,చైర్మన్ తాలూరి శంకర్,ఎస్ బిఐ బ్యాంక్ మేనజేర్ ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు సేవా దృక్పథం అలవర్చుకోవాలి

తొర్రూరు ఫోకస్ న్యూస్ 18.02.2025

విద్యార్థులు సేవా దృక్పథం అలవర్చుకోవాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ బి. రాములు తెలిపారు. ఈనెల 3 నుంచి 9 వరకు ఏపీలోని పశ్చిమ గోదావరి జిల్లా నర్సాపూర్ లో ఎస్ ఎన్ కళాశాలలో జరిగిన జాతీయ సమగ్రత శిబిరం-2025 లో స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థి కడారి శ్రీకాంత్ హాజరయ్యాడు. దేశ సంస్కృతి, ఆచారాలు, సంప్రదాయాలను గౌరవించడంతో పాటు విద్యార్థుల్లో జాతీయ సమైక్యత, పరస్పర సహకారం, మత సామరస్య భావం, క్రమశిక్షణ, సమగ్రత తదితర అంశాలపై శిబిరంలో అవగాహన కల్పించారు. సందర్భంగా విద్యార్థి శ్రీకాంత్ ను కళాశాల అధ్యాపక బృందం అభినందించారు. జాతీయ ఐక్యత, సాహసం, యువ నాయకత్వం వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించుకునేందుకు జాతీయ సమగ్రత శిబిరాలు దోహదం చేస్తాయని ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు సుజాత, సునీల్, శాంతి కుమార్, వాల్యా లూనావత్, నగేష్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

